క్లుప్తంగా

మైనర్లకు వాహనాలు ఇస్తే సీజ్ చేస్తాం

నూజివీడు: మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే వాటిని సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని నూజివీడు రూరల్ సీఐ పీ బాలసురేష్‌బాబు హెచ్చరించారు. మండలంలోని తుక్కులూరు వై జంక్షన్ వద్ద శుక్రవారం నూజివీడు రూరల్, ముసునూరు ఎస్సైలు తలారి రామకృష్ణ, కుటుంబరావుతో కలిసి సీఐ బాలసురేష్ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలను నడుపుతున్న మైనర్లను ఆపి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

పర్యావరణాన్ని కాపాడండి



నూజివీడు: మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని జెడ్పీ బాలికల హైస్కూల్ ప్లస్ హెచ్‌ఎం టీవీఎస్ సత్యనారాయణ అన్నారు. హైస్కూల్ ఆవరణలో శుక్రవారం గ్రీన్‌కోర్ క్లస్టర్ ఇన్‌ఛార్జి కాకిలేటి శ్యామ్‌బాబు సారథ్యంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు.

తిరువూరు సీఐగా అబ్దుల్ నబీ



తిరువూరు: తిరువూరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టరుగా షేక్ అబ్దుల్ నబీ నియమితులయ్యారు. వేకెన్సీ రిజర్వులో ఉన్న ఆయనను తిరువూరు సీఐగా నియమిస్తూ పోలీస్ కమిషనర్ టీకే రాణా ఉత్తర్వులు జారీచేశారు. తిరువూరు సీఐగా పనిచేస్తున్న ఆర్ భీమరాజును వేకెన్సీ రిజర్వుకు పంపారు.

జువాలజీ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

తిరువూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఖాళీగా ఉన్న జువాలజీ లెక్చరర్ పోస్టును అతిధి అధ్యాపకుడితో భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.సుశీలరావు తెలిపారు. ఎంఎస్సీ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 9న నేరుగా కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

ఉపాధ్యాయుడికి పురస్కారం



తిరువూరు: ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేవీఆర్ అండ్ జాజిలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్టు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తిరువూరు మండలం మునుకుళ్లకు చెందిన జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.గోపాల్‌కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందజేశారు. విజయవాడలో గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, ఎమ్మెల్సీ లక్ష్మణరావులు ఈ పురస్కారాన్ని గోపాల్‌కు అందజేశారు.

మండల అభివృద్ధికి కృషి

నూజివీడు: మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ ఆరేపల్లి శిరీష అన్నారు. సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఎల్లప్పుడూ ముందుండాలన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎంపీడీఓ వీపీ విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ అక్కినేని శ్రీవాణి పాల్గొన్నారు.

భూగర్భ జల మట్టం పెంచేందుకు గుంతలు

ఏ.కొండూరు: భూగర్భ జల మట్టం పెంచేందుకు మండలంలోని చీమలపాడు-1, మాధవరం-2, ఏ.కొండూరు-5, కంభంపాడు-1, కోడూరు-1, రామచంద్రాపురం-1 చొప్పున ఇంకుడు గుంతలు మంజూరయ్యాయని ఏపీఓ జే రామారావు శుక్రవారం తెలిపారు. ఒక్కొక్క ఇంకుడు గుంతకు ఉపాధి హామీ నిధులు రూ. 52వేలు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణ పనులు పూర్తయినట్లు ఏపీఓ తెలిపారు.

రాగి జావ నాణ్యంగా ఉంటేనే వినియోగించాలి

ముసునూరు: రాగి పిండి, బెల్లం నాణ్యంగా ఉంటేనే జావ తయారు చేసి, పిల్లలకు అందించాలని ఎంఈఓ బీవీ సుబ్బారావు హెచ్‌ఎంలకు, వంట ఏజెన్సీల నిర్వాహకులను ఆదేశించారు. మండలంలోని సూరేపల్లి, గొల్లగూడెం, అక్కిరెడ్డిగూడెం, చింతలవల్లి, గోగులంపాడు యూపీ, ఎంపీ పాఠశాలలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన రాగి పిండిని సమగ్ర పరిశీలన చేశారు. అనంతరం రాగి జావ రుచి, శుచి, నాణ్యతలపై హెచ్‌ఎంలతో మాట్లాడారు.

యునాని వైద్యురాలిగా శశికళ

చాట్రాయి: మండల యునాని వైద్యురాలిగా జె శశికళ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రకాశం జిల్లా నుంచి బదిలీపై చిత్తపూరు యునాని ఆస్పత్రికి వచ్చారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే లక్ష్యం



ఏ.కొండూరు మండలం కంభంపాడులో 'జగనన్న ఆరోగ్య సురక్ష'ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి



నూజివీడులో శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు



పేషెంట్‌కు మందుల కిట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

ఏ.కొండూరు: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్యసురక్ష పథకం ప్రవేశపెట్టారని స్థానిక ఎమ్మెల్యే కే రక్షణనిధి పేర్కొన్నారు. మండలంలోని కంభంపాడులో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వేలు నిర్వహించి అవసరమైన వారికి గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ద్వారా రక్త పరీక్షలు నిర్వహించి వాటి ఆధారంగా కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించి ఆరోగ్యంగా ఉంచడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ మండలంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. డయాలసిస్ రోగులకు ప్రతి నెలా రూ. 10 వేలు పెన్షన్ అందిస్తున్నామన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల ద్వారా ప్రతి సచివాలయానికి రూ.20లక్షలు కేటాయించి గ్రామాల్లో అవసరమైన చోట్ల సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట పుల్లమ్మ, ఎంపీటీసీ సభ్యుడు పుల్లారావు, ఎంపీపీ నాగలక్ష్మి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు నరేడ్ల వీరారెడ్డి, వైస్ ఎంపీపీ గుంటక శివారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కే చెన్నారావు, డి. సతీష్, వి. బ్రహ్మానందరెడ్డి, ఏ వెంకటరెడ్డి, టి వెంకటేశ్వరరెడ్డి, సీ రామకృష్ణ బి. వెంకట్, జి వెంకట్రావు, ఎం.సాంబయ్య, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు టి.సురేష్, వైద్యాధికారి స్వాతి, సూపర్‌వైజర్ మురళీ, ఎంపీడీఓ రవికాంత్ పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

లక్ష్మీపురం(తిరువూరు): జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. మండలంలోని లక్ష్మీపురంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పేదల వద్దకే ప్రభుత్వ వైద్యులు వచ్చి ఉచిత సేవలందిస్తున్నందున ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. తిరువూరు ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, ఎంపీపీ గద్దల భారతి, లక్ష్మీపురం సర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు కోటేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు గోగినేని శ్రీనివాసరావు, నెక్కళపు ప్రసాద్, వేముల సీతయ్య, మాయిరి వెంకటరమణ పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్య భాగ్యమే..

నూజివీడు: ప్రజలందరికీ ఆరోగ్య భాగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు అన్నారు. పట్టణంలోని సమతానగర్ ఎస్‌కేహెచ్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి స్పెషలిస్టు వైద్యులు, జనరల్ వైద్యులు చేస్తున్న స్క్రీనింగ్, పరీక్షలను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నడుం కట్టిందన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో ఓ సువర్ణాధ్యాయంగా నిలుస్తుందన్నారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందుల కిట్లను, వృద్ధులకు కళ్లజోళ్లను ఎమ్మెల్యే ప్రతాప్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, వైస్ చైర్మన్‌లు పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, వైద్యులు నరేంద్రకృష్ణ, తుమ్మల సురుచి, కొలుసు సౌమ్య, మున్సిపల్ డీఈ దాస్యం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా

భవానీపురం(విజయవాడపశ్చిమ): రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా స్పెషలిస్ట్ వైద్యుల సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి సచివాలయం-3 పరిధిలోగల ఎస్‌పీఎస్‌ఆర్‌సీ హైస్కూల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను ఆయన సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికీ వలంటీర్లు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలపై సర్వే చేసి వాటిని పరిష్కరించేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. వైద్యం ఖరీదైన నేపథ్యంలో పేదలకు నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పించారన్నారు. అందులో భాగమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పార్టీలకు అతీతంగా అందిస్తున్న వైద్య సేవలకు ప్రతిపక్షాల ప్రజలుకూడా ఫిదా అవుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కారంపూడి సురేష్, ఎంపీడీఓ బీ భార్గవి, విజయవాడ రూరల్ జెడ్పీటీసీ సభ్యుడు కె సువర్ణరాజు, ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, వైస్ ఎంపీపీ వేమూరి సురేష్, గొల్లపూడి వైఎస్సార్ సీపీ కన్వీనర్ జీ శివాజీ, గేరా సుమన్‌కుమార్, పంచాయతీ సెక్రటరీ స్వరూపరాణి, కాటమనేని పూర్ణ, బీఎల్ శేషగిరిరావు పాల్గొన్నారు.

జి.కొండూరు: పేదల సంక్షేమం కోసం ఆలోచించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, సంపూర్ణ ఆరోగ్యంతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని భావించి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గడ్డమణుగు గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు అందని ద్రాక్షలా ఉండే విద్య, వైద్యాన్ని కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచకోవాలని కోరారు.

పేదల గడపకు వైద్యాన్ని చేర్చిన ఘనత సీఎం జగన్‌దే..

ఇబ్రహీంపట్నం: పేదల గడపకు వైద్యాన్ని చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. కొండపల్లి జెడ్పీ పాఠశాల, గుంటుపల్లి సచివాలయం-3 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ప్రజా ఆరోగ్యం విషయంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శవంతంగా నిలిచిందన్నారు. గుంటుపల్లిలో ఎంపీపీ పాలడుగు జోత్స్న, ఎంపీడీఓ రామకృష్ణ నాయక్, ఉప సర్పంచ్ మేరి, కార్యదర్శి మునేశ్వరరావు పాల్గొన్నారు. కొండపల్లిలో టౌన్ అధ్యక్షుడు మిక్కిలి శరభయ్య, భట్టరాజ కార్పొరేషన్ డైరెక్టర్ పోరంకి పద్మావతి, లంకే అంకమోహనరావు, కాంద్రకొండ గురవయ్య పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో..

రెడ్డిగూడెం: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లో భాగంగా మండలంలోని కూనపరాజుపర్వ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని సర్పంచ్ మాతంగి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. 353 మంది వైద్య సేవలను పొందారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోటకూర రవి, మాజీ సర్పంచ్ బాబురావు పాల్గొన్నారు.

616 మందికి వైద్యపరీక్షలు

వినగడప(గంపలగూడెం): ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొంటుందని ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి తెలిపారు. గంపలగూడెం మండల వినగడపలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో 616 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన మందులను పంపిణీ చేశారు. తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు నాగమల్లేశ్వరరావు, సొసైటీ చైర్మన్ ఆంజనేయులు, సర్పంచ్ చిమట ఉమాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు పద్మ పాల్గొన్నారు.

జి.కొండూరులో..



కొండపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత

మిట్టగూడెంలో..

నూజివీడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తోందని ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడు మండలం హనుమంతులగూడెం సచివాలయం పరిధిలోని మిట్టగూడెంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రతాప్ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, ఎంపీపీ ఆరేపల్లి శిరీష, ఎంపీడీవో వీపీ విజయ్‌కుమార్, సీడీపీఓ ఎస్‌వై నూరాణి, వైద్యులు శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకుడు సీతారామయ్య పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం (విస్సన్నపేట): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగిపరచుకోవాలని డాక్టర్ కె శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని నరసాపురం గ్రామసచివాలయం-2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం స్థానిక జెడ్పీ హైస్కూల్ ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఝాన్సీరాణి, ఏఓ ప్రసాద్, డీటీ మోతీయా పాల్గొన్నారు.



గంపలగూడెం మండలం వినగడపలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



రెడ్డిగూడెంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



తిరువూరు మండలం లక్ష్మీపురంలో మందుల కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి



జి.కొండూరు మండలం గడ్డమణుగు గ్రామంలో వైద్యశిబిరంలో ఎమ్మెల్యే వసంత

ముసునూరులో..

ముసునూరు: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు నాణ్యమైన వైద్యం అందుతోందని జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీ రాజానాయణ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష మండల టీమ్-1 అధికారి ఎంపీడీఓ జి.రాణి అధ్యక్షతన శుక్రవారం సూరేపల్లి యూపీ స్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష గ్రామ వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు కరీముల్లా, కిరణ్ కుమార్, ప్రసూతి వైద్య నిపుణులు స్వప్న సింధు, ఎంపీపీ ఆర్.కృష్ణకుమారి పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య సేవలు మరువలేనివి

చాట్రాయి: ప్రజల ఆరోగ్య పరిరక్షణలో దేశంలో రాష్ట్రాన్ని ముందుంచడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న వైద్య సేవలు మరువలేనివని ఏపీ కో-ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. మండలంలోని చిత్తపూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం 281 మందికి వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరువీధుల రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు సుజాత, వైఎస్సార్ సీపీ నాయకులు దామెర చలపతిరావు, మాదల సత్యనారాయణ, పీహెచ్‌సీ వైద్యులు విజయలక్ష్మీ, శ్రీనివాసరెడ్డి, దుర్గా ప్రసాదు, జ్యోతి పాల్గొన్నారు.

గడప గడపకు వెళ్లి జగనన్న చేసిన మేలు వివరించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

భవానీపురం(విజయవాడపశ్చిమ): గడప గడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగనన్న చేసిన మేలును వివరించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు 'ఎందుకు ఆంధ్రప్రదేశ్‌కు జగనే కావాలి' (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని తన కార్యాలయంలో పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, రాజకీయ, వర్గాలకు అతీతంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షాన నిలబడ్డారన్నారు. మైలవరం నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం కోసం సుమారు రూ.1000 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. పార్టీలోని అన్ని కేడర్ల నాయకులు, కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు గడప గడపకు వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియ చేయాలని, జగనన్నను మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

సంక్షిప్తం

■ పేదల సొమ్ముదోచిన బాబును శిక్షించాలి



మైలవరం: స్కిల్ స్కామ్‌లో పేదల సొమ్మును దోచుకుని దొరికిపోయిన మాజీ సీఎం చంద్రబాబు నాయుడును కఠినంగా శిక్షించాలని ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. మైలవరంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో స్కిల్ స్కామ్ నిందితుడు బాబును శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టుల గజదొంగ దేవినేని ఉమామహేశ్వరరావుపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ గంగాధరరావు మాట్లాడుతూ స్కామ్‌లో ఉన్న నిందితులను కాపాడేందుకు టీడీపీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. పంచాయతీ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి చంద్రబాబు, దేవినేని ఉమా దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి, వైస్ ఎంపీపీ రహీం, జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.తిరుపతిరావు, సర్పంచ్ మంజుభార్గవి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెంకట్రావు పాల్గొన్నారు.

■ వ్యవసాయ అనుబంధ విభాగాల ప్రదర్శన

మూలపాడు(ఇబ్రహీంపట్నం): నీతిఅయోగ్ ఆస్పిరేషన్‌బ్లాక్ పథకంలో సంకల్ప్ సప్తాహ్ కార్యక్రమం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మూలపాడు ఆర్బీకే వద్ద శుక్రవారం జరిగింది. వ్యవసాయ శాఖ అనుబంధ విభాగాలు వ్యవసాయ యాంత్రీకరణ, వైఎస్సార్ పశు సంచార ఆరోగ్య సేవ, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఉపయోగాలు, భూగర్భ జలాలు పెంపు, ప్రకృతి వ్యవసాయంపై ప్రదర్శన నిర్వహించారు. ఎంపీడీఓ రామకృష్ణనాయక్, సర్పంచ్ చింతల భూలక్ష్మీ, ఏపీఓ మాధవరెడ్డి, ఆత్మ పీడీ నరసింహారావు, డీపీఎం విజయకుమారి, అనితాభాను, ఏఓ శైలజ, వెటర్నరీ అధికారి శైలజా మాధురి, గొట్టుముక్కల పోతురాజు పాల్గొన్నారు.

■ విదేశాలకు వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతికి అవకాశం

జి.కొండూరు: రైతులు తమ గ్రామంలో పండించిన పంటలను విదేశాలకు కూడా ఎగుమతి చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని జిల్లా వనరుల కేంద్రం డెప్యూటీ డైరెక్టర్ మాధవీలత అన్నారు. మండల పరిధి కుంటముక్కల గ్రామంలో వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేలైన సేద్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. మాధవీలత మాట్లాడుతూ తమ వ్యవసాయ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయాలని భావించే రైతులు ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ ప్రేమధార కొడికలపూడి గ్రూపులో పేర్లను నమోదు చేసుకోవచ్చని సూచించారు. అదేవిధంగా ఏపీఎస్‌ఓపీసీఏ సర్టిఫికేషన్ ఏజెన్సీతో ఒప్పందం చేసుకున్న రైతులకు ప్రభుత్వం సర్టిఫికేట్లను కూడా అందిస్తుందని వివరించారు. ఈ విధంగా ఒప్పందం చేసుకున్న రైతులు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసుకునే వీలుకలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఓ రాంకుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

■ నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

విస్సన్నపేట: మండలంలోని పుట్రేల సచివాలయం-1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని స్థానిక జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కె.రక్షణనిధి ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు పేర్కొన్నారు.

కొత్తపల్లిలో..

కొత్తపల్లి(గంపలగూడెం): 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రోగ్రాం శనివారం గంపలగూడెం మండలం కొత్తపల్లిలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించే కార్యక్రమంలో గంపలగూడెం, ఊటుకూరు పీహెచ్‌సీ వైద్యులు, స్పెషలిస్టు డాక్టర్లు పాల్గొని రోగులకు వైద్యసేవలు అందజేస్తారని పేర్కొన్నారు.

మొర్సపూడిలో..

నూజివీడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని మొర్సపూడి గ్రామ సచివాలయం పరిధిలో వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వీపీ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ వైద్యశిబిరాన్ని గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

■ ప్రభుత్వ పథకాలపై అవగాహన ఉండాలి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): క్వారీ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రుక్మాందయ్య అన్నారు. కొండపల్లిలో ఇండియన్ లేబర్ లైన్, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో క్వారీ కార్మికులు అసంఘటిత రంగ కార్మికులకు శుక్రవారం ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రుక్మాందయ్య మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. డీబీఆర్సీ రీజినల్ కో-ఆర్డినేటర్ రమాదేవి, లేబర్‌లైన్ కోఆర్డినేటర్ మాధవరావు, ఎన్జీఓ ప్రతినిధులు రజిని, ఈశ్వర్ పాల్గొన్నారు.

■ టీడీపీ నేతలపై కేసుల నమోదు

మైలవరం: మైలవరంలో దిష్టి బొమ్మ దహనానికి సంబంధించి టీడీపీ నేతలు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, లంకా లితీష్‌పై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. గురువారం రాత్రి మైలవరం పంచాయతీ కూడలిలో కృష్ణా జలాల హక్కుల కోసం నిరసన కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. వీరితో పాటు మరో 11 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

■ మిరపలో యాజమాన్యపద్ధతి పాటించాలి

అనుముల్లంక/కనుమూరు(గంపలగూడెం): మిరపలో సమగ్ర యాజమాన్య పద్ధతిని పాటించటం ద్వారా వైరస్ తెగులు నివారించుకోవచ్చని గుంటూరు లాంఫాం శాస్త్రవేత్త టీ విజయలక్ష్మి తెలిపారు. గంపలగూడెం మండలం అనుముల్లంకం, కనుమూరు, వినగడప గ్రామాల్లో రైతులతో కలిసి ఆమె శుక్రవారం మిరప చేలను పరిశీలించారు. ఈ ప్రాంతంలో మిరప 60 రోజుల వయసులో ఉందని, ఎక్కువ తోటల్లో 40శాతం వరకు మొక్కలు వైరస్ తెగులు సోకిందన్నారు. బెట్ట వాతావరణ పరిస్థితి, తెల్లదోమ ఉధృతి కారణంగా ఈవైరస్ తెగులు వ్యాప్తిచెందుతోందన్నారు. తెల్లదోమను గుర్తించేందుకు పసుపు జిగురు అట్టలను ఎకరానికి 20 ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి బాలాజీకుమార్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డీ దామోదర్ రెడ్డి, తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, వ్యవసాయాధికారి బీ సాయిశ్రీ, హెచ్‌ఓలు సోహెల్‌అహ్మద్, నరేంద్ర, కనుమూరు సొసైటీ అధ్యక్షుడు చెరుకు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

■ పారిశుద్ధ్య పనుల పరిశీలన

రెడ్డిగూడెం: గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి జయచంద్రగాంధీ సూచించారు. రెడ్డిగూడెం పంచాయతీ పరిధిలోని వివిధ ప్రదేశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. డివిజన్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, విస్తరణ అధికారి శ్రీనివాసరావు, సర్పంచ్ మల్లాది రాణీ, కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.